

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య

నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించాలి : సీతయ్య

తుంగతుర్తి, సెప్టెంబర్ 20 : ఇటీవల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం ప్రకటించిన పరిహారం ఇంతవరకు అందలేదన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు అన్ని రకాలుగా నష్టపోతున్నారని, రైతుభరోసా, రూణ మాఫీ రాక పంటలు దెబ్బతిని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వరదలకు మండలంలోని కేశవాపురం, వెలుగుపల్లి, అన్నారం, సంగెం, రావులపల్లి, మానాపురం, బండరామారం గ్రామాల చెందిన రైతులకు తీవ్రంగా నష్ట పోయారన్నారు. క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యటించి నష్టపోయిన ప్రతి రైతుకూ పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములు గౌడ్, సాయిలుగౌడ్, శ్రీను, వెంకన్న, నాగమల్లు పాల్గొన్నారు.

నత్త నడకన గండి పూడ్చివేత పనులు : బీఆర్ఎస్

సాగర్ కాల్వ గండి పనులను పరిశీలించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ యువజన నాయకుడు సతీశ్

పాలకవీడు, సెప్టెంబర్ 20 : సాగర్ ఎడమ కాల్వకు పడిన గండి పూడ్చివేత పనులు నత్తకు నడక నేర్పుతున్నాయని బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ నాయకుడు పెరుమాళ్ల సతీశ్ అన్నారు. నడిగూడెం మండలం కాగితారామచంద్రాపురంలో గండి పూడ్చివేత పనులను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. సెప్టెంబర్ 1న గండి పడితే ఇప్పటి వరకు పూడ్చివేత పనులు వేగంగా జరుగడం లేదంటే ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అర్థం చేసుకోవచ్చన్నారు. సాగర్ నీరు లేక ఆయకట్టులో వేలాది ఎకరాల పంట ఎండిపోతుందన్నారు. యుద్ధప్రాతిపదికన గండిని పూడ్చి వెంటనే సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులు సామాజిక సేవను అలవర్చుకోవాలి

- మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల

వరద బాధితులకు నిత్యావసర సరుకులు, బియ్యం పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్పర్సన్ ప్రమీల

కోదాడ, సెప్టెంబర్ 20 : విద్యార్థులు చిన్ననాటి నుంచి సామాజిక సేవా ధృక్పథాన్ని అలవర్చుకొని భావితరాలకు ఆదర్శంగా నిలువాలని మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల అన్నారు. పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్ విద్యార్థులు వరద బాధితుల సహాయార్థం సేకరించి ఇచ్చిన రూ.20వేలు విరాశాలతో 13వ వార్డు చెరువు కట్ట కింద గల లోతట్టు ప్రాంత ప్రజలకు బియ్యం, నిత్యావసరాల సరుకులను శుక్రవారం ఆమె పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, డివిజన్ విద్యాధికారి సలీంషరీఫ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వర్‌రావు, కౌన్సిలర్ లంకెల రమానిరంజన్‌రెడ్డి, ఇన్‌చార్జి హెచ్ఎం మార్కండేయ, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, లింగయ్య, ఖాజా, బడుగుల సైదులు, రామకృష్ణ, జానకిరామ్, ముక్తార్, పాండురంగాచారి, వేణుకుమార్, చిన్నప్ప, మీనాక్షి పాల్గొన్నారు.

పలు కేసుల్లో నిందితులకు జరిమానా

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 20 : మద్యం సేవించి పట్టుబడిన 74కేసులు, వివిధ నేరాలకు పాల్పడిన 13 కేసుల్లో నేరం రుజువు కావడంతో నిందితులకు జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్ మొత్తం రూ.1,88,200 లక్షల జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పు చెప్పారు. ఈ జరిమానా ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

సంగెం-నూతనకల్ రోడ్డు నిర్మించాలని పాదయాత్ర

జెండా ఊపి పాదయాత్రను ప్రారంభిస్తున్న నాగార్జున్‌రెడ్డి

తుంగతుర్తి/నూతనకల్, సెప్టెంబర్ 20 : మండల పరిధిలోని సంగెం గ్రామం నుంచి నూతనకల్ మండల కేంద్రం వరకు కొత్త రోడ్డు నిర్మించాలని సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రను ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి శుక్రవారం సంగెంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు 10 కిలోమీటర్ల మేర గుంతలమయమై ఉండగా.. ఇటీవల భారీ వర్షాలకు మరింత ధ్వంసమైందన్నారు. దీంతో ప్రజలు, వాహనదారులు ప్రయాణం చేయలేక ఇబ్బందులు పడుతున్నారని, కొంత మంది ప్రమాదాల బారిన కూడా పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మండుల సామేలు స్పందించి వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని లేదంటే సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, పులుసు సత్యం, కందాల శంకర్‌రెడ్డి, బొజ్జ శ్రీనివాస్, దండ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ విపత్తుగా ప్రకటించాలి : సీపీఐ

సూర్యాపేట, సెప్టెంబర్ 20 : ఇటీవల కురిసన భారీ వర్షాలకు వరదలు ముంచెత్తి పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని, దీన్ని జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్ర ప్రభుత్వం వెంటనే రూ.10వేల కోట్ల ప్యాకెజీ ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కోరారు. కలెక్టరేట్ ఎదుట ఆ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేలు, ఇండ్లు కోల్పోయిన వారికి ఇండ్లు కట్టివ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏఓ సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఎల్లపుల రాములు, అనంతుల మల్లీశ్వరి, మేకల శ్రీనివాస్, యాదగిరి, ధనుంజయ నాయుడు, శ్రీను, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎకరానికి రూ.25వేలు పరిహారం ఇవ్వాలి

గరిడేపల్లి : ఇటీవల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేలు, ఇసుక మేట వేసిన పొలాలకు అదనంగా రూ.10వేలు పరిహారం అందించాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో త్రిపురం సుధాకర్‌రెడ్డి, కడియాల అప్పయ్య, ఎడ్ల అంజన్, ప్రధాని సైదులు తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073. NT-331771-All

KIDNY STONES

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580 NT- 332617

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777636 | తుంగతుర్తి : 9182777638

పరిశుభ్రతపై అవగాహన అవసరం

- జడ్పీ సీఈఓ అప్పారావు

స్వచ్ఛతా హి కార్యక్రమంలో భాగంగా చివ్వెంల సబ్ హెల్త్ సెంటర్‌లో మొక్క నాటుతున్న జడ్పీ సీఈఓ అప్పారావు

హుజూర్‌నగర్‌లో పారిశుధ్య సిబ్బందికి వైద్య పరీక్షలు చేస్తున్న బృందం

చివ్వెంల, సెప్టెంబర్ 20 : పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జడ్పీ సీఈఓ అప్పారావు అన్నారు. మండల కేంద్రంలోని హెల్త్ సబ్ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించిన స్వచ్ఛతా హి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలు రోగాల బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీళ్లు నిల్వ లేకుండా చూసుకోవాలని, విధిగా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని చెప్పారు. గ్రామస్తులు పంచాయతీ సిబ్బందికి సహకరించాలన్నారు. హెల్త్ సబ్ సెంటర్‌లో మొక్క నాటి, ఆరోగ్య సిబ్బందితో మెడికల్ క్యాంపు నిర్వహించారు. అనంతరం పారిశుధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో డీపీఓ నారాయణరెడ్డి, మండల ప్రత్యేకాధికారి జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ సంతోశ్‌కుమార్, డీఈ శ్రీనివాస్, ఎస్‌బీఎం నరేందర్‌రెడ్డి, సీహెచ్ఓ వెంకటేశ్వర్లు, వైద్యాధికారి కుసుమ, ఏపీఓ నాగయ్య, ఈసీ జ్యోతి, టీఏ రమాదేవి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పారిశుధ్య సిబ్బందికి వైద్య సేవలు

హుజూర్‌నగర్ : పట్టణ మున్సిపాలిటీ పారిశుధ్య సిబ్బందికి స్వచ్ఛతా హి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. అనంతరం ఆరోగ్యం, పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాకూబ్ పాష, డాక్టర్లు పుష్పలత, కల్యాణి, సీహెచ్ఓ పద్మ, మున్సిపల్ అధికారులు రంగారావు, అశోక్, రాజశేఖర్ పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి : కమిషనర్ అశోక్‌రెడ్డి

నేరేడుచర్ల : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛతా హి సేవా -2024 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఫ్రీడమ్ పార్కులో ఒక మొక్క అమ్మ పేరు మీద అనే నినాదంతో మొక్క నాటి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో మొక్క నాటాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డు అధికారులు, ఆర్పీలు, స్థానికులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు

మఠంపల్లి, సెప్టెంబర్ 20 : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులకు అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ రామ్ నరేశ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఈ నెల 21న ఉదయం 10 నుంచి 4గంటల వరకు స్థానిక మోడల్ స్కూల్‌లో దరకాస్తులను ప్రిన్సిపాల్‌కు అందించాలని సూచించారు. టీజీటీ హిందీ, పీజీటీ మ్యాథ్స్, పీజీటీ ఇంగ్లిష్ పోస్టులకు గాను పీజీతో పాటు బీఈడీ ఉండాలని చెప్పారు. టీజీటీకి బీఈడీ ఉండాలని పేర్కొన్నారు. 23వ తేదీ వరకు డెమో ప్రాతిపదికన ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. వివరాలకు 94933 67012 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఉచిత వైద్య శిబిరం

పాలకవీడు, సెప్టెంబర్ 20 : మండలంలోని భవానీపురంలో గల దక్కన్ ఫ్యాక్టరీలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మాక్స్‌కేర్ దవాఖాన ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ ఆవరణలో గల స్కూల్ ఆడిటోరియంలో నిర్వహించిన శిబిరంలో 300 మందికి పైగా ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారని దక్కన్ వీపీ శ్రీనివాస్‌రాజు, సీజీఎం నాగమల్లేశ్వర్‌రావు తెలపారు. మందులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ పండుగ

నేరేడుచర్ల, సెప్టెంబర్ 20 : మండలంలోని జానల్‌దిన్న గ్రామంలో ముత్యాలమ్మ పండుగను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకొని ప్రదక్షిణలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు.

ప్రథమ బహుమతి అందుకుంటున్న విద్యార్థిని మేఘన

జిల్లాస్థాయి డ్రాయింగ్ పోటీల్లో జడ్పీహెచ్ఎస్ విద్యార్థినికి ప్రథమ బహుమతి

అర్వపల్లి, సెప్టెంబర్ 20 : జిల్లా కేంద్రంలో ఎయిడ్స్‌పై శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి పోస్టర్ డ్రాయింగ్ పోటీల్లో అర్వపల్లి జడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి చదువుతున్న మేఘనకు ప్రథమ బహుమతి లభించింది. ఈ సందర్భంగా విద్యార్థినిని ఉపాధ్యాయ బృందం అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం విజయలక్ష్మి, పీడీ మల్లేశ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

తిరుమలగిరిలో వర్షం

తిరుమలగిరి, సెప్టెంబర్ 20 : మండల కేంద్రంలో శుక్రవారం గంటకు పైగా వర్షం కురిసింది. దీంతో స్థానిక తెలంగాణ చౌరస్తాలో వరద నిలిచి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. 5,7, 3, 4 వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక పోవడంతో చిన్నపాటి వర్షానికే నీరు నిలుస్తుంది.

తాసీల్దార్ ఎదుట 10 మంది బైండోవర్

నూతనకల్, సెప్టెంబర్ 20 : మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో వినాయకుడి నిమజ్జనంలో శాంతి భద్రతలకు విఘాతం కల్పించిన 10 మందిని తాసీల్దార్ శ్రీనివాస్‌రావు ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్ఐ మహేంద్రనాథ్ శుక్రవారం తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఐదుగురు, బీఆర్ఎస్‌కు చెందిన ఐదుగురిని బైండోవర్ చేశామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారికైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

చిలుకూరు జడ్పీహెచ్ఎస్‌లో మండల స్థాయి స్కూల్ గేమ్స్‌ను ప్రారంభిస్తున్న తాసీల్దార్, ఎంపీడీఓ, హెచ్ఎం, పీఈటీలు

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : తాసీల్దార్

చిలుకూరు, సెప్టెంబర్ 20 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని తాసీల్దార్ ధ్రువకుమార్, ఎంపీడీఓ గిరిబాబు అన్నారు. చిలుకూరు జడ్పీహెచ్ఎస్‌లో మండల స్థాయి స్కూల్ గేమ్స్‌ను శుక్రవారం వారు ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయన్నారు. బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ సలీమ్ షరీఫ్, కాంప్లెక్స్ హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి, ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎజాజ్ బాబు, జీహెచ్ఎంలు గుజ్జల నరసింహారెడ్డి, రామిరెడ్డి, గురవయ్య, జనపనేని రామారావు, సైదయ్య, సీతారాంరెడ్డి, పీఈటీలు, బ్రహ్మారెడ్డి, రేణుక, శోభన్‌బాబు, మట్టయ్య పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొనాలి : ఎంపీడీఓ

నూతనకల్ : ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొని ఆరోగ్యవంతంగా ఉండాలని ఎంపీడీఓ సునీత అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో అండర్-17 కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను శుక్రవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఎంపీఓ శశికళ, ఎంఈఓ రాములునాయక్, పీఈటీలు సమత, కల్పన, విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు ఉన్నారు.

క్రీడలు మానసికోల్లాసాన్ని పెంచుతాయి : మున్సిపల్ చైర్ పర్సన్ అనసూయ

తిరుమలగిరి : క్రీడలు మానసికోల్లాసాన్ని పెంచి సోదర భావాన్ని పెంపొందిస్తాయని మున్సిపల్ చైర్ పర్సన్ అనసూయ అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం ఎస్జీఎఫ్ క్రీడలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తాసీల్దార్ హరిప్రసాద్, ఎంఈఓ శాంతయ్య, హెచ్ఎం శ్రీనివాస్, పాల్గొన్నారు.

మున్నూరు కాపు ఖమ్మం జిల్లా ఇన్‌చార్జిగా కోదాడ వాసి

కోదాడటౌన్, సెప్టెంబర్ 20 : మున్నూరు కాపు అపెక్స్ కౌన్సిల్ ఖమ్మం జిల్లా కన్వీనర్‌గా పట్టణానికి చెందిన ఆవుల రామారావు నియామకమయ్యారు. హైదరాబాద్‌లోని అపెక్స్ కౌన్సిల్ గౌరవాధ్యక్షుడు వద్దిరాజు రవిచంద్ర నివాసంలో జరిగిన సమావేశంలో కమిటీ సభ్యులకు నియామక పత్రం అందించారు.

సారా పట్టివేత

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 20 : మఠంపల్లి మండలం కొత్తతండాకు చెందిన బాణోత్ లాలు, నాగులు బైక్‌పై 16లీటర్ల సారా తరలిస్తుండగా శుక్రవారం పోలీసులు దాడులు జరిపి పట్టుకున్నారు. అదే విధంగా చింతలపాలెం మండల కేంద్రానికి చెందిన శేషం రామకృష్ణ జగ్గయ్యపేట నుంచి బైక్‌పై 35కేజీల బెల్లం తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని బెల్లంతో పాటు వాహనాన్ని సీజ్ చేశారు. ఈ మేరుకు ఇరువురిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ నాగార్జునరెడ్డి తెలిపారు. దాడుల్లో ఎస్ఐలు జగన్మోహన్‌రెడ్డి, దివ్య, సిబ్బంది నాగరాజు, రవి కుమార్ పాల్గొన్నారు.

గుంతలు పడి అధ్వానంగా మారిన కొత్తగూడెం రోడ్డు

రోడ్లు ఇలా.. ప్రయాణమెలా?

అర్వపల్లి, సెప్టెంబర్ 20 : ఇటీవల భారీ వర్షాలకు మండలంలోని బీటీ, లింకు రోడ్లు ఎక్కడికక్కడ దెబ్బతిన్నాయి. ఎప్పటి నుంచో రోడ్లన్నీ గుంతల మయంగా మారగా.. ఇటీవల వరదలకు పూర్తిగా ధ్వంసమయ్యాయి. తిమ్మాపురం, సంగెం, అర్వపల్లి, కొత్తగూడం రహదారులు గుంత లు పడి కంకర తేలడంతో ఈ రూట్లలో ప్రయాణం ప్రాణ సంకటంగా మారిందని వాహనదారులు అం టున్నారు. ఈ దారుల్లో బీటీ రెన్యూవల్‌కు నిధులు మంజూరైనా.. పనులు చేపట్టడంలో తీర్ర జాప్యం నెలకొంటున్నది. అలాగే అర్వపల్లి-కాసర్ల పహాడ్, జాజారెడ్డిగూడం, తుంగగూడం వెళ్లే రోడ్లలో పెద్ద గుంతలు ఏర్పడి కంపచెట్లతో నిండి పోయాయి. ఇక లింకు రోడ్ల పరిస్థితి దారుణం. బొల్లంపల్లి, వేల్పుచర్ల గ్రామ పంచాయతీ రోడ్లు చినుకు పడితే బురద మడుగుల్లా మారి కనీసం నడువలేని పరిస్థితి ఏర్పడింది. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రహదారుల సమస్యను పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పూర్తిగా ధ్వంసమైన తిమ్మాపురం-సంగెం రహదారి

ప్రభుత్వ భూమిని కాజేసిన కంప్యూటర్ ఆపరేటర్

- 36.23 ఎకరాల భూమి కుటుంబ సభ్యులు, బంధువుల పేరు మీదికి..
- అనుమానంతో విచారణకు ఆదేశించిన కలెక్టర్
- నిజమని తేలడంతో ఉద్యోగం నుంచి తొలగింపు

సూర్యాపేట, సెప్టెంబర్ 20 : నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూమిని కుటుంబ సభ్యులు, బంధువుల పేరు మీదికి ఎక్కించి అడ్డంగా దొరికిన కంప్యూటర్ ఆపరేటర్‌ను విధుల నుంచి తొలగిస్తూ శుక్రవారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఉత్తర్వులు జారీ చేశారు. హుజూర్‌నగర్ మండల ప్రభుత్వ భూముల పరిశీలనలో ఒకే ఇంటిపేరు మీద భూములు రిజిస్టర్ అయి ఉండడం గమనించిన కలెక్టర్.. అనుమానం వచ్చి ఆర్డీఓ శ్రీనివాస్‌ను విచారణకు అదేశించారు. దీంతో స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ వత్సవాయి జగదీశ్ బాగోతం బయటపడింది. వివరాల్లోకి వెళ్తే.. జిల్లాలోని హుజూర్‌నగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని సర్వే నంబర్ 439, 604, 602, 608, 1041, 1041లో గల ప్రభుత్వ భూమిని కంప్యూటర్ ఆపరేటర్ జగదీశ్ తన బంధువుల పేరుమీదికి మార్చినట్లు గుర్తించారు. సర్వే నంబర్ 439/55/5లో 8.93 ఎకరాలు, సర్వే నంబర్ 604/116లోని 7.32 ఎకరాల భూమి పచ్చిపాల ప్రియాంక పేరు మీద, 604/58లోని 4.38 ఎకరాలను సొదరి మడిపల్లి స్వప్న, హుజూర్‌నగర్‌లోని 602/122/1లోని 0.01 భూమి, 608/16 లో 8.0 ఎకరాలు, 1041/144 లోని 6.25ఎకరాలు, 1041/368/3 /2/5లో 0.10 ఎకరాలను తల్లి వత్సవాయి ఇందిర పేరు మీది ఎక్కించినట్లు అధికారులు గుర్తించారు. మొత్తం 36.23 ఎకరాల ప్రభుత్వ భూమిని పోర్టల్‌లో నమోదు చేసినట్లు విచారణలో తెలింది. దీంట్లో అప్పటి తాసీల్దార్ల పాత్ర ఏమైనా ఉందా అనే కోణంలో విచారణ చేయాలని అదనపు కలెక్టర్ బీఎస్‌లతను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసినా, ఇతర మార్గాల ద్వారా పొందాలని చూసినా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

ఆర్‌కే మేజర్ గండి పనులను పరిశీలిస్తున్న తాసీల్దార్ ధ్రువకుమార్

ఆర్‌కే మేజర్ కాల్వ పనులను తాసీల్దార్ పరిశీలన

చిలుకూరు, సెప్టెంబర్ 20 : మండల పరిధిలోని ఆర్‌కే మేజర్ కాల్వ గండి పూడ్జివేత పనులను తాసీల్దార్ ధ్రువకుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు త్వరితగతిన, నాణ్యంగా పూర్తి చేయాలని సూచించారు. శనివారం సాయంత్రం వరకు పనులు పూర్తి కావొచ్చని, ఆ తరువాత వెంటనే ఇరిగేషన్ అధికారులు నీళ్లు విడుదల చేస్తారని చెప్పారు. ఆయన వెంట ఆర్ఐ మంత్రి ప్రగడ సీతయ్య, ఇరిగేషన్ డీఈ స్వప్న, ఏఈ మానస ఉన్నారు.

ఎర్రవరం పీఏసీఎస్ చైర్మన్ అవినీతిపై డీసీఓకు ఫిర్యాదు

కోదాడ రూరల్, సెప్టెంబర్ 20 : మండల పరిధిలోని ఎర్రవరం పీఏసీఎస్ సంఘంలో నిధుల దుర్వినియోగానికి పాల్పడిన చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలని సంఘం కార్యదర్శి హుస్సేన్ శుక్రవారం సహకార జిల్లా అధికారికి ఫిర్యాదు చేశారు. గోదామ్ నిర్మాణంలో అక్రమ ఎంబీలను సృష్టించి లక్షల రూపాయల నగదు, కార్యాలయ సామగ్రిని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరతో బిల్లులు సృష్టించి డ్రా చేసిన చైర్మన్‌పై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. రుణాల మంజూరులో ఇష్టారాజ్యంగా వ్యవరించేవాడని పేర్కొన్నారు.

పాఠశాలలో దొంగల హల్ చల్

- మధ్యాహ్న భోజన వంట సామగ్రి చోరీ, విగ్రహాలు ధ్వంసం

పాఠశాలను పరిశీలిస్తున్న ఎస్ఐ ముత్తయ్య

ధ్వంసమైన సర్వేపల్లి విగ్రహం

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 20 : పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపు ఎంపీపీఎస్‌లో గురువారం రాత్రి దొంగలు హల్ చల్ చేశారు. పాఠశాలలో చొరబడి వంటగది తాళం పగులకొట్టి వంట గ్యాస్ సిలిండర్, 50కేజీల కందిపప్పు, 30 కేజీల నూనె, 50కేజీల ఉప్పు బస్తా, 5కేజీల ఉల్లిగడ్డ, 20 కేజీల చింతపండు చోరీ చేసినట్లు హెచ్ఎం సుహాసిని తెలిపారు. అదే విధంగా పాఠశాల ఆవరణలో గల గాంధీ, సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహాలను ధ్వంసం చేశారు. ఘటన స్థలాన్ని ఎస్ఐ ముత్తయ్య సందర్శించి హెచ్ఎం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పోషన్ అభియాన్

కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ సుధాకర్ నాయక్

మఠంపల్లి, సెప్టెంబర్ 20 : మండలంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. మండల వైద్యాధికారి సుధాకర్ నాయక్ హాజరై పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ సూపర్‌వైజర్ వసంతలక్ష్మి, టీచర్ రాములమ్మ, జానకి, గోవిందమ్మ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

కడుపునొప్పి భరించలేక మహిళ ఆత్మహత్య

మేళ్ల